శిశు గృహ సేవలు భేష్

- కలెక్టర్ నారాయణరెడ్డి
- మహిళలకు సఖీ, స్వధార్ కేంద్రాలు అండగా నిలవాలి

నీలగిరి, జూలై 20 : జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న శిశు గృహ సేవల పట్ల కలెక్టర్ సీ.నారాయణరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని శిశుగృహ, బాలసదన్, సఖీ కేంద్రం, స్వధార్ కేంద్రాలను శనివారం ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది శిశువులు ఉన్నారు.. వారికి పాలు, సంరక్షణ ఏలా చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జూలైలో ఎంత మంది శిశువులు వచ్చా రు ఇప్పటి వరకు ఎంతమందిని దత్తతా ఇచ్చారనే విషయాలపై ఆరా తీశారు. బాలసదన్‌లో నాలుగోతరగతి చదువుతున్న పూజితను తల్లిదండ్రులు బలవంతంగా చదువు మాన్పించారని సిబ్బంది ఆయన దృష్టికి తేగా మంచి చదువు చెప్పించడంతో పాటు భోజనం, బట్టలు ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం సఖీ కేంద్రాన్ని తనిఖీ చేసి భార్యాభర్తల తగాదాలు, ఫోక్సో కేసు లు, 181 కాల్‌సెంటర్ పనితీరును పరిశీలించారు. స్వధార్ గృహాన్ని సందర్శించి అక్కడున్న మహిళలతో మాట్లాడి వారి వివరాలు తెలుసుకుని వారి చదువులు పూర్తి చేసేందుకు అవకాశం కల్పిస్తానని చెప్పారు.

శిశుగృహంలో చిన్నారిని ఆడిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

అన్ని మండలాల్లో రుణమాఫీ

ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేయాలి

నల్లగొండ సిటీ : ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించే అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో రైతుల రుణమాఫీకి సంబంధించి ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి మండల స్థాయి అధికారులతో శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులు సమారు 83వేల మంది ఉండగా.. ఇప్పటి వరకు 80వేల మంది ఖాతాల్లో మాఫీ డబ్బు జమ అయ్యిందన్నారు. మిగిలిన వారికి వివిధ కారణాల వల్ల జమ కాలేదని, వాటిని నిశితంగా పరిశీలించి సోమవారం సాయం త్రం వరకు సమర్పించాలని ఆదేశించారు. అర్హులైన రైతులందరికీ ఈ నెలాఖరు వరకు రైతు బీమా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటింపుపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా శక్తిలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన ఎంటర్‌ప్రైజెస్ పాడి గేదెలు, క్యాంటీన్లు, బ్యాంక్ యాడ్ పౌల్ట్రీ వంటి అంశాల్లో నూటికి 150 శాతం టార్గెట్ సాధించేలా ఏపీఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మాతా శిశు సంరక్షణ, ఎన్సీడీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి గురువారం గ్రామాలు, మున్సిపాలిటీల్లో గ్రామ, మున్సిపల్ బృందాలు ఆరోగ్య సేవలను తనిఖీ చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు పూర్ణచంద్ర, శ్రీనివాస్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి పాల్గొన్నారు.

మునుగోడులో గంజాయి ముఠా అరెస్ట్

మునుగోడు, జూలై 20: మునుగోడు మండల కేంద్రంలో గంజాయిని విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను శనివారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. వారి వద్ద నుంచి సుమారు రూ.25 వేలు విలువ చేసే కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుల వివరాలను ఎస్పీ శరత్‌చంద్ర పవర్ వెల్లడించారు. మండల కేంద్రంలోని లక్ష్మీదేవి గూడెం రోడ్డు పక్కన పశువుల సంత లోని షెడ్డు వద్ద గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు అక్కడ చేరుకున్న పోలీసులు అనుమానాస్పదంగా అక్కడ ఉన్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుంచి కిలో గంజాయి, 4 సెల్ ఫోన్లు, 2 బైకులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో మునుగోడు మండలం కొరటికల్ గ్రామానికి చెందిన బొల్లం వెంకటేశం, చండూరు మండలం కురంపల్లి గ్రామానికి చెందిన దోటి రామరాజు, మునుగోడు చెందిన అర్మెల్లి వికాస్, మునుగోడు మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన వీరమల్ల లింగస్వామి, గుర్రంపోడు మండలం పురం గణేశ్ ఉన్నారు. బొల్లం వెంకటేశం, దోటి రామరాజు హైదరాబాద్‌లోని ధూల్‌పేట చెందిన గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర (5) ప్యాకెట్లలో 200 గ్రాములు రూ.2వేల చొప్పున మొత్తం రూ.10 వేల గంజాయిని కొనుగోలు చేసి మోటార్ బైక్ పై తీసుకొచ్చి లక్ష్మీదేవిగూడెంలోని పశువుల సంతకు తీసుకొచ్చివారి స్నేహితులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి వారు వచ్చి 200 గ్రాములు చొప్పున తీసుకొని గంజాయి తాగే వ్యక్తులకు అమ్ముదామని తీసుకపోవడానికి సిద్ధంగా ఉండగా వారిని పట్టుకున్నట్లు చెప్పారు. కాగా వివిధ గ్రామాలకు 35 మంది బాధితులను గుర్తించి పరీక్షలు నిర్వహించగా గంజాయి తీసుకుంటున్నట్లు తేలిందన్నారు. వారందరికీ కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. డీఎస్పీ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో గంజాయిని, నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన చండూరు సీఐ వెంకటయ్య, మునుగోడు ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది రమేశ్, నర్సిం హ, వెంకన్న, నాగేశ్వర్‌రావు, ఆంజనేయులు, జానీ, మోహన్‌ను ఎస్పీ అభినందించారు.

మునుగోడులో విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి

- మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, జూలై 20 : మిర్యాలగూడ డివిజన్‌లోని చెరువులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని కార్యాలయంలో రెవెన్యూ, ఐబీ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. డివిజన్ పరిధిలోని పలు చెరువులు అన్యాక్రాంతమైనట్లు ఫిర్యాదులు వస్తున్నందున ఆయా చెరువులను సర్వే చేపట్టి హద్దులను నిర్ణయించాలన్నారు. మొదట యాద్గార్‌పల్లి చెరువుకు హద్దులు నిర్ణయించి తాత్కాలికంగా సిమెంట్ స్తంభాలను హద్దురాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పాత ఆక్రమణలకు సంబంధించిన స్థలాల్లో నిర్మాణాలు ఉంటే నోటీసులు జారీ చేయాలని, నోటీసులకు స్పందించకుంటే అట్టి కట్టడాలను కూల్చివేయాలని ఆదేశించారు. ఈనెల 26న నిర్వహించే సమావేశంలో చేపట్టిన చర్యలను వివరించాలని అన్నారు. సమావేశంలో తాసీల్దార్ హరిబాబు, ఇరిగేషన్ డీఈ జనార్దన్, ఏఈ విజయలక్ష్మి పాల్గొన్నారు.

పంటల పరిశీలన

త్రిపురారం, జూలై 20 : మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు త్రిపురారం మండలం, నిడమనూరు మండలంలో సాగు చేసిన వరి, కంది, పత్తి పంటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు అందచేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ నేరుగా విత్తిన వరిలో ప్రస్తుతం కలుపు యాజమాన్యం చేపట్టాలన్నారు. వర్షాలను ఆధారంగా చేసుకొని వేసిన కంది, పత్తి పంటల్లో నిలిచిన నీటిని తొలగించి అంతర కృషి చేసుకుంటే మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయన్నారు. పత్తిలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉందని, నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మిలీను లీటర్ నీటికి చొప్పున కలుపుకొని పిచికారీ చేయాలన్నారు. పెసర, కంది, మినుము పంటల్లో లద్దె పురుగు, రబ్బరు పురుగు ఉధృతిని తగ్గించడానికి డైక్లోరోవాస్, ఇండాక్సోకార్బ్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు లింగయ్య, శ్రీధర్, చంద్రశేఖర్, రాములమ్మ, పల్లవి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట, జూలై 20 : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లో శనివారం నిర్వహించిన రైతు సంబురాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులకు రుణమాఫీ నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రుణమాఫీ నగదు జమ కాని పక్షంలో బ్యాంకులలో సంప్రదించాలని కోరారు. చందంపేట డబుల్ బెడ్రూం ఇళ్ల నుంచి రైతు సంబురాల ర్యాలీ సాగింది. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు, రైతు సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పార్వతీచందునాయక్, బిక్కునాయక్, ముత్యాల సర్వయ్య, గోవిందుయాదవ్, ముక్కమల వెంకటయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, శ్రీశైలంయాదవ్, మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాంనాయక్, బాలూనాయక్, సిరాజ్‌ఖాన్, పాపానాయక్, బద్యానాయక్, గోవిందుయాదవ్, లోకసాని కృష్ణ, రమేశ్‌నాయక్, నాగేశ్వర్‌నాయక్, సాధిక్, చిలకల అంజయ్య, మకట్‌లాల్, అంజయ్య పాల్గొన్నారు.

చందంపేట :రైతు సంబురాల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ) : గ్రామీణ మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్న ఐకేపీ వీఓఏలకు కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ వీఓఏలు ఎమ్మెల్యే బాలూనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో దశరథ, లింగం, నిమ్మల, ఆంజనేయులు, లక్పతి, నిరంజన్ రెడ్డి, శైలజ తదితరులున్నారు.

'సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందుండాలి'

నిడమనూరు, జూలై 20 : సామాజిక సేవ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందుండాలని లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ కె.ఎన్. ప్రసాద్ అన్నారు. మండలంలోని శాఖాపురం సాయి ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన 14 వ లయన్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ లయన్స్ సేవా దృక్పథాన్ని ఆచరణలో పెట్టి పేదలకు సేవ చేసే దిశగా ముందుకు సాగాలని కోరారు. అనంతరం వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్–2 కేవీప్రసాద్ కొత్త లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోలె డేవిడ్, కార్యదర్శి చిత్రం అశోక్, కోశాధికారి మేక సత్తిబాబు చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పోలె డేవిడ్ మాట్లాడుతూ క్లబ్ సమష్టి కృషి తో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సేవా కార్యక్రమాల్లో క్లబ్‌ను అగ్రగామిగా నిలుపుతానన్నారు. అనంతరం క్లబ్ కార్యవర్గాన్ని సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ గట్టుపల్లి అశోక్‌రెడ్డి, జోన్ చైర్మన్ వి.వి.ఎల్. ప్రతాప్, చార్టర్ ప్రెసిడెంట్ చేకూరి హనుమంతరావు, కట్టబోయిన గుర్వయ్య యాదవ్, పాంపాటి శ్రీనివాసులు, ఉన్నం చిన్నవీరయ్య, కేవీ రామారావు, క్లబ్ బాధ్యులు గండికోట యాదగిరి, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నందికొండ మట్టారెడ్డి, తిరుపతాచారి,వంకా బ్రహ్మన్న, మెరుగు మధు, వింజం శ్రీధర్, పేలపోలు సతీశ్, కిషన్, అశోక్ పాల్గొన్నారు.

పోలె డేవిడ్ కు ధర్మగంటను అందజేస్తున్న ప్రసాద్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు త్వరగా పూర్తి చేయాలి : సీపీఎం

చందంపేట, జూలై 20 : దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలను సస్యశామలం చేసే ఉద్దేశంతో చేపట్టిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యు డు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్–1 పనులను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్న ఎస్ఎల్‌బీసీ పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా బడ్జెట్ కేటాయించి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పనులకు సంబంధించిన వివరాలను ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. తెల్దేవర్‌పల్లి పరిధిలోని మొత్యతండా వద్ద జరుగుతున్న నక్కలగండి పనులను పరిశీలించి ముంపునకు గురవుతున్న నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సందర్శించిన వారిలో నాయకులు చంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగార్జున, ప్రభావతి, తుమ్మల వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, నాగిరెడ్డి, కంబాలపల్లి ఆన ంద్, వెంకటయ్య, కలీం, లక్ష్మణ్ ఉన్నారు.

టన్నెల్ పనులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

గుట్కా ప్యాకెట్ల స్వాధీనం

నల్లగొండ సిటీ, జూలై 20 : నల్లగొండ పట్టణంలో శుక్రవారం టాస్క్ ఫోర్స్ ,వన్ టౌన్ పోలీసుల దాడులు నిర్వహించి భారీగా గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రకాశంబజారులో పోలా లక్ష్మీనర్సయ్య కిరాణ దుకాణంలో గుట్కా ప్యాకెట్లను నిల్వ చేశారనే సమాచారంతో స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీటి విలువ రూ. 10 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. వ్యాపారిపై కేసు నమోదు దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

'ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి'

నకిరేకల్, జూలై 20 : ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి వీరయ్య అన్నారు.నకిరేకల్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించి హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి మాట్లాడారు. ప్రతి రోజు విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో జరగాల్సిన తల్లిదండ్రుల సమావేశానికి వర్షం కారణంగా ఎవరూ హాజరుకాలేదని సెక్టోరియల్ అధికారికి ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ప్రమీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిడమనూరు వైద్యాధికారి బదిలీ

నిడమనూరు, జూలై 20 : నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాధవ్ కుమార్ బదిలీ అయ్యారు. ఆరేండ్లుగా పీహెచ్‌సీ వైద్యాధికారిగా విధులు నిర్వర్తించిన ఆయనకు సూర్యాపేట జిల్లా కల్మల్‌చెర్వు పీహెచ్‌సీ వైద్యాధికారిగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పీహెచ్‌సీలో పనిచేస్తున్న మరో వైద్యాధికారి డాక్టర్ శ్రీ ప్రియకు కూడా కల్మల్ చెర్వుకు బదిలీ కావడంతో విధులనుంచి ఇరువురు శనివారం బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. బదిలీపై వెళ్తున్న ఇరువురిని పీహెచ్‌సీ సిబ్బం ది పూలమాల, శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు.

23న సైన్స్ టీచర్లకు సదస్సు : డీఈఓ

రామగిరి, జూలై 20: ఇన్‌స్పైర్ మానక్ అవార్డుపై జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల సైన్స్ టీచర్లకు నల్లగొండలోని డైట్‌లో ఈనెల 23న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డీఈఓ బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి జీవశాస్త్రం లేదా భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా పంపించాలని కోరారు. ఉదయం 10గంటలకు నల్లగొండ డివిజన్ పరిధిలోని సైన్స్ ఉపాధ్యాయులకు, మధ్యా హ్నం 2గంటల మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్‌లోని పాఠశాలలకు సదస్సు ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతినిగాని, 98485 78845 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

'పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వామ్యం అవసరం'

మర్రిగూడ, జూలై 20 :పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరమని ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం అన్నారు. మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల ఎప్పటికప్పుడూ ఏవైనా సందేహాలుంటే తెలియజేయాలని కోరారు. మాజీ ఎంపీటీసీ శిలువేరు విష్ణు, నోడల్ అధికారి శ్రీను,ఏపీ కమిటీ చైర్మన్ మల్లమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- స్టూడెంట్ కెరీర్ అడ్వైయిజర్ వివేక్ ముతోజు
- కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

గట్టుప్పల్(చండూరు), జూలై 20: యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఉన్నతమైన జీవితాలను మధ్యలోనే నాశనం చేసుకుంటున్నారని స్టూడెంట్ కెరీర్ అడ్వైజర్ వివేక్ ముతోజు అన్నారు. కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చండూరు మండలం పుల్లెంల జడ్పీ ఉన్నత పాఠశాలలో గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ కెరీర్ అడ్వైయిజర్ వివేక్ ముతోజు మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. స్వామి వివేకానంద సూక్తులు స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, బొబ్బిలి మురళి, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న వివేక్ ముతోజు

లారీని ఢీ కొట్టిన డీసీఎం.. డ్రైవర్ మృతి

కట్టంగూర్, జూలై 20 : లారీని డీసీఎం వెనుక ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈఘటన కట్టంగూర్‌లో 65వ జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం కట్టంగూర్ ప్లైఓవర్ వద్దకు రాగానే డ్రైవర్ రాజ్‌బిందర్‌సింగ్ అజాగ్రత్తగా నడుపుతూ ముందు వెళ్తున్న పాలిష్ బండల లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంతో డీసీఎంలోని పంజాబ్ చెందిన మరో డ్రైవర్ కుల్విందర్ సింగ్(25) తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. డీసీఎం ముం దు భాగం నుజ్జునుజ్జు కావడంతో అందు లో ఇరుకున్న కుల్విందర్ సింగ్‌ను పోలీస్ సిబ్బంది, స్థానికులు కష్టం మీద బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నకిరేకల్ ప్రభుత్వం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు.

ప్రమాదంలో నుజునుజ్జయిన డీసీఎం

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చిట్యాల, జూలై 20 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు. చిట్యాలకు చెందిన సంగిశెట్టి సుగుణమ్మ (68) చిట్యాలలోని వనిపాకల రోడ్డులో గల తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి రాత్రి గంటల 7 ప్రాంతంలో ఇంటికి రావ డానికి జడ్పీహెచ్ఎస్ సమీపంలో జాతీయ రహదారిని నడుచుకుంటూ దాటుతుండగా హైదరాబాదు నుంచి విజయవాడ వైపు వెళ్తున్నది. ఈ క్రమంలో కంటైనర్ అతివేగంగా వచ్చి ఆమె ఢీ కొట్టింది. ఈ ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధ రాత్రి మృతి చెందినది. మృతురాలి కుమారుడు లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వివరించారు.


సుగుణమ్మ (ఫైల్)

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

- చండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళావెంకన్న

గట్టుప్పల్(చండూరు), జూలై 20 : వన మహోత్సవంలో భాగంగా మండలకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళావెంకన్న మొ క్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, తాసీల్దార్ దశరథ, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతావెంకటేశ్, మున్సిపల్ కమిషనర్ మణికరన్, అరుణ కుమారి, పాల్గొన్నారు.

ఉట్లపల్లిలో మొక్కలను నాటుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలి

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి భవిష్యత్ తరాల వారికి ఆక్సిజన్ అందించాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో మేధా ఫౌండేషన్, మెగా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో చేపట్టిన 2వేల మొక్కల నాటే కార్యక్రమాన్ని శనివారం ఆర్డీఓ ప్రారంభించి మొక్కలను నాటి మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, హెచ్ఎం మంగ్యానాయక్, మాజీ సర్పంచులు మేడ సురేందర్‌రెడ్డి, తక్కెళ్లపల్లి శ్రీను, ధీరావత్ రవి నాయక్, సీహెచ్.రవికుమార్, అంజి, వేణు, నాగరాజు, నాగేంద్రబాబు, కిరణ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీఓ

అడవిదేవులపల్లి, జూలై 20: సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ కరుణాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శనివారం ఆయన సందర్శించి రోగులను సమస్యలను అడిగి తెలుసుకొని వైద్యులకు, సిబ్బందికి సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తుగా చేపట్టబోయే చర్యల గురించి వివరించారు. అనంతరం మండలంలోని బంగారి కుంటతండా పరిధిలోని శ్మశాన వాటికలో మొక్కలను నాటారు. అలాగే కొత్తనందికొండ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతగా వంట చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ మొహసిన్అలీ, ఏపీఓ సూర్యానాయక్, పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారికుంటతండాలో మొక్కలను నాటుతున్న ఎంపీడీఓ కరుణాకర్‌రావు

చెరువులో అక్రమ మోటార్ల తొలగింపు

నిడమనూరు, జూలై 20 : మండల కేంద్రంలోని నల్లచౌట చెరువు లో నీటిని తరలించేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లను నీటిపారుదల శాఖ సిబ్బంది తొలగించారు. వర్షాభావ పరిస్థితులు, ఎడమ కాల్వకు నీటి విడుదల లేని కారణంగా చెరువులో నీరు చేరలేదు. దాంతో గ్రామంలో బోర్లు వట్టిపోయి నీటి ఎద్దడి నెలకొంది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో చెరువులో నీరు చేరింది. ఈ నేపథ్యంలో చెరువు వెంట రైతులు సాగుకు మోటార్ల ద్వారా చెరువు నీటిని తరలిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు నీటిపారుదల శాఖ ఏఈ ప్రవీణ్‌రాజు సిబ్బంది తో కలిసి శనివారం ఉదయం చెరువు వద్దకు చేరుకుని నీటిని అక్రమంగా మోటార్ల సాయంతో తరలిస్తుండడం గుర్తించి వాటిని తొలగించారు.

స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ

మిర్యాలగూడ, జూలై 20 : స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతంరెడ్డి అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్కీం వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కీం వర్కర్లు అంగన్‌వాడీలు, ఆశలు, మధ్యాహ్న భోజన కార్మికులు, వీఓఏ, ఆర్‌పీలు, జాతీయ ఆరోగ్య కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పనికి తగ్గ వేతనం అందించి కార్మికులను ఆదుకోవాలన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. జరగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బావండ్ల పాండు, ఎండీ.అంజాద్, బాషా, ఉన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గౌతంరెడ్డి

సూపరింటెండెంట్ ప్రదీప్ కుమార్‌కు నివాళి

నార్కట్‌పల్లి, జూలై 20 : మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రదీప్ కుమార్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు.ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి తాజా మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రదీప్‌కుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

'పాఠశాలల్లో కచ్చితంగా మెనూ పాటించాలి'

చందంపేట, జూలై 20 : కస్తూర్బా, మినీ గురుకుల పాఠశాలలో కచ్చితంగా మెనూ పాటించాలని తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ లక్ష్మి సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ, మినీ గురుకుల పాఠశాలను శనివారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వండిన వంటకాలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదని ఆయా పాఠశాలల ఎస్ఓలను సూచించారు. ఫుడ్ పాయిజన్, విషజ్వరాలు బారిన పడకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు స్టాక్ వివరాలతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల రిజిస్టర్‌ను పరిశీలించారు. వారి వెంట ఆర్ఐ నజీర్, అనిల్, ఎస్ఓలు కవిత ఉన్నారు.

కస్తూర్బా పాఠశాలలో వంటలను పరిశీలిస్తున్న తాసీల్దార్, ఎంపీడీఓ

సింగారంలో బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రతిజ్ఞ

మునుగోడు, జూలై 20 : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని సింగారం గ్రామస్తులు శుక్రవారం రాత్రి గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించుకున్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలో బెల్టు షాపులు లేకుండా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంభం చెన్నారెడ్డి, జెల్ల లక్ష్మమ్మ, పోగుల ప్రకాశ్, దేప జాన్‌రెడ్డి, ఉప్పునూతల వెంకన్న, సోమగోని రమేశ్, కుంభం రాంరెడ్డి, రావుల నర్సింహ, పగిళ్ల శ్రీను, యంపల్ల వెంకన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి: ఇన్‌చార్జి ఏఓ వెంకన్న

కొండమల్లేపల్లి, జూలై 20: రైతులు రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జి ఏఓ వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 28 వరకు తాసీల్దార్ డిజిటల్ సంతకంతో పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు, ఇంతకు ముందు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోని వారు, రైతు నామినీ మార్పులు చేసుకోనే వారికి ఈ నెల 30 వరకు అవకాశం ఉందని వివరించారు. వివరాలకు ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★ YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327685

OLD AGE HOME
★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638